విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 30, ఆగస్టు 2025

శ్రీశైలం మనదే : ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాయలసీమ అందులోని శ్రీశైలం మనదే, నంద్యాల జిల్లా లోనే శ్రీశైలం ఉంటుం దని, అపోహలు నమ్మవద్దు అంటూ రాష్ట్ర న్యాయ, మైనారటి సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రి ఫరూక్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్ ఎంవి రమణారెడ్డితో పాటు టిడిపి నాయకులు తూము విశ్వ నాథ్ రెడ్డి, గోవిందునాయుడు, విహెచ్‌పి ప్రచార కార్యదర్శి లెజెండ్ శ్రీనివాసులు, న్యాయవాది బాలస్వామి, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రుడు, సామాజిక కార్యకర్తలు నవీన్ కుమార్ తదితరులు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. నవసం దుల నిలయమైన నంద్యాల జిల్లాలోనే శ్రీశైలం ఉండేలా చూడాలని మం త్రి ఫరూక్‌ను కోరారు. మంత్రి ఫరూక్ స్పందిస్తూ గత వైసీపీ పాలనలో కొత్త జిల్లాల ఏర్పాటు సక్రమంగా జరగలేదని, వాటిని సరిచేసి పరిపాలన సౌలభ్యం కోసం మరో ఆరు కొత్త జిల్లాల ఏర్పాటుకు అవసరమైన నివేది కలు సమర్పించాలని, కొత్త జిల్లాల ఏర్పాటుకు ప్రజాభిప్రాయం తీసుకో వాలని త్రిసభ్య మంత్రివర్గ ఉప సంఘాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసి అవసరమైన నివేదిక ప్రభుత్వానికి అందించాలని ఆదేశిం చారన్నారు. శ్రీశైలాన్ని ఇతర జిల్లాల్లో కలిపే ప్రసక్తి లేదనిస్పష్టం చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : లలితమ్మ

విశాలాంధ్ర - డోన్ : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు కనీస వేతనం ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగు తుందని డోన్ అంగన్వాడీ ప్రాజెక్ట్ మీటింగ్లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.లలితమ్మ ,ఏఐటియుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య అంగన్వాడి వర్కర్స్ కు శుక్రవారం పిలుపునిచ్చారు. అంగన్వాడి వర్కర్స్ సెంటర్స్ తమ విధుల్లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పిల్లలకు కావలసిన పౌష్టికాహారం గర్భవతులు బాలింతలు వారికి కావలసిన పౌష్టిక ఆహారం ఆరో గ్యం అన్నీ కూడా సెల్లు ద్వారా అనేక యాప్స్ నుండి ఆన్లైన్లో ప్రభుత్వానికి తెలపాలి. ఎఫ్ఆర్ఎస్ ద్వారా తమ విధులు నిర్వహించాలి అయితే 2సెల్లు ద్వారా పనిచే యక అనేక ఇబ్బందులకు గురవుతూ ప్రభుత్వం పట్టిం చుకోని పరిస్థితిలో మొబైల్స్ అన్ని అంగన్వాడి సిడిపిఓ ఆఫీసుల్లో వెనకకు తిరిగి ఇవ్వడం జరిగింది ఈ నిరస నకు పరిష్కారంగా రాష్ట్ర స్థాయి అధికారులు కార్మిక సంఘాల నాయకత్వాన్ని పిలిచి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అయితే గ్రాటివిటీ పెంచాలని వేసవి సెలవులు ప్రకటించాలని కనీస వేతనం,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం,పీఎఫ్,ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇలాం టి అనేక సమస్యలు పరిష్కారం చేయడంలో కొద్ది వరకు మాత్రమే అవి కూడా మినీ సెంటర్లను మెయిన్ సెంట్ర ల్‌గా చేయడం ఇంకా కొన్ని తప్ప అసలైనవి పరిష్కారం కాలేదన్నారు. హామీలు కాదు జీవో ఇచ్చి పరిష్కారం చేయాలని చెప్పి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసో సియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జులేఖ జిల్లా ట్రెజరర్ ఎస్తేరమ్మ ఏఐటీయూసీ డోన్ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్ అబ్బాస్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు స్వర్ణలత మల్లిక జయలక్ష్మి నిర్మల మంగమ్మ వందలాదిమంది అంగన్వాడి వర్కర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్రాఫిక్‌లో ఏమార్చి.. 2లక్షలు స్వాహా



విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణం లోని పాత స్టేట్ బ్యాంకు రోడ్డు ఎప్పుడూ వాహనదారులతో రద్దీగా ఉండే ప్రాంతం శుక్రవా రం సంత కావడంతో రద్దీ మరీ ఎక్కువ ఉంది. పైగా అక్కడ వినాయకుని విగ్రహం పెట్టారు. మధ్యాహ్నం భక్తులకుతో పాటు ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేశారు. రోడ్డు ఇరువైపులా బ్లాక్ చేశారు. దీంతో రోడ్డుకు ఇరు వైపుల వాహనాలు నిలిచిపోయాయి. అప్పుడే ఉయ్యాలవాడ మండలం తుదమలదిన్నె గ్రామానికి చెందిన ఉప్పరి కృష్ణుడు పాత స్టేట్ బ్యాంకులో సుమారు ఆరు తులాల బంగారు తాకట్టు పెట్టి రూ రెండు లక్షలు నగదు తీసుకొని తన బైక్ సైడ్ బ్యాగ్‌లో ఉంచుకొని అటుగా వచ్చాడు కృష్ణుడు రద్దీగా ఉండటంతో ట్రాఫిక్‌లో నిలిచిపోయింది కృష్ణుని బైక్

ఇంతలో తనకు తెలియకుండానే బైకు సైడ్ బ్యాగ్ లో ఉన్న రెండు లక్షల నగదును దొంగలు కొట్టేశారు. ఇది గమనించని కృష్ణుడు స్వగ్రామం తుదుములదిన్నెకు బయలుదేరాడు మార్గ మధ్యలో సంజామల వరకు వెళ్ళి బైక్ సైడ్ బ్యాగ్ ను తెరిచి చూడగా అందులో ఉన్న రెండు లక్షల నగదు మాయమైంది. దీంతో చేసేదేమీ లేక ఉప్పరి కృష్ణుడు కోవెలకుంట్లకు చేరుకొని పోలీసులను ఆశ్రయించాడు. వ్యవసాయ దారుడైన కృష్ణుడు వ్యవసాయ పనుల కోసం తన వద్ద ఉన్న బంగారాన్ని బ్యాంకులో తాకట్టుపెట్టి రెండు లక్షలు నగదు తీసుకున్నట్లు బాధితుడు తెలిపాడు. ఇంటికి తీసుకెళ్లే లోపే నగదు చోరికి గురైనట్లు వాపోయాడు పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. సిసి ఫుటేజ్‌లో ఇద్దరు మహిళలు బైక్ నుండి నగదు తీసిన దృశ్యాలు బయటపడినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

పేదల జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలోని బండి ఆత్మకూర్ గ్రామానికి చెందిన మంగలి నాగేశ్వరరావు పుల్లా రెడ్డి లబ్ధిదారులకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రూ.98వేల చెక్కులను లబ్ధి దారులకు శుక్రవారం వేల్పు నూరు గ్రామంలో అందజే శారు. అనారోగ్య భార్యనపడిన నిరుపేదలకు ఈ పథకం ఒక వరం లాంటిదని అన్నారు. బండి ఆత్మకూర్ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి బూత్ కన్వీనర్ అంజాద్ ఆలీ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టైలర్ మృతి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలం భీమునిపాడు ఎస్సీ కాలనీ వద్ద శుక్రవారం అతివేగంగా వచ్చి న బొలెరో వాహనం బైక్‌ను ఢీ కొనడంతో బైక్‌పై వెళుతున్న గడ్డం వీరేంద్ర (30) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ బొలెరో వాహనాన్ని ఆపకుండా అతివేగంగా వెళ్లిపోయినట్టు స్థానికులు తెలిపారు. మృతుడు దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు కు చెందిన టైలర్ భీమన్న కుమారుడు వీరేంద్ర క్రిష్టిపాడు నుండి కోయిలకుంట్ల కు వస్తుండగా కోయిలకుంట్ల నుండి ఆళ్లగడ్డకు వెళ్తున్న బొలెరో వాహనం భీమునిపాడు గ్రామం ఎస్సీ కాలనీ వద్ద వీరేంద్ర ప్రయాణి స్తున్న బైక్‌ను ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో వీరేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి భీమన్న గ్రామపంచాయతీ ప్రక్కన గ్రామ పంచాయతీ కాంప్లెక్స్‌లో ఫస్ట్ ఫ్లోర్‌లో టైలర్ షాప్ నిర్వహిస్తూ ఉండగా భీమన్న కుమారుడు ప్రమాదంలో మృతి చెందిన వీరేంద్ర నాగుల కట్టకు ఎదురుగా ఉన్న స్టార్ విన్ టైలర్ సుబ్బారెడ్డి దగ్గర టైలర్ షాప్‌లో టైలర్‌గా పనిచేస్తున్నాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై కోవెల కుంట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కొణిదెల వినాయక లడ్డు రూ.34వేలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : వినాయక నిమజ్జనం సందర్భంగా మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో వినాయక లడ్డు వేలం పాటలో రూ.34వేలు ధర పలికింది. వినాయక చవితి సందర్భంగా నందికొట్కూరు మండలం కొణిదెలలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు వినాయ కుడికి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మూడవ రోజు గణేష్ నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేశారు. 20 కిలోల లడ్డును మండ్ల శేషన్న 21వేలు, 10కిలోల లడ్డు నారాయణ రూ.13,500 లకు వేలంలో దక్కించుకున్నారు.ఈ స్థాయిలో లడ్డు వేలంలో పాడడం ఇదే మొదటిసారి అని గ్రామ సర్పంచ్ కొంగర నవీన్, ఆలయ కమిటీ ధర్మకర్త కిరణ్ కుమార్, గణేష్ కమిటీ సభ్యులు బెస్త రాజు తెలిపారు. అనంతరం వినాయకుని ట్రాక్టర్‌లో ఎక్కించి మేల తాళాలతో ఊరేగిం పుగా వెళుతూ రంగు నీళ్ల చల్లుకుంటూ పిల్లలు పెద్దలు సంతోషంగా నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనం వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్సై చంద్రశేఖర్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

షేక్ మెహబూబ్ భాషకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర- బనగానపల్లె : బనగానపల్లె పట్టణం బీసీ కాలనీకి చెందిన షేక్ మెహబూబ్ భాషాకు పంచర్ షాపులో పనిచేస్తూ జీవనం సాగిస్తుండ అనారో గ్యానికి గురి కావడంతో వైద్యం ఖర్చుల నిమిత్తం రాష్ట్ర రోడ్లు భవనాల పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శు క్రవారం నాడు మంత్రి కార్యాలయంలో తన సొంత నిధులు నుంచి రూ.25వేలు ఆర్థిక సాయం చేశారు. సాధారణంగా బనగానపల్లె నియోజవర్గంలో బీసీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్మిక బీమా పథకంలో నమోదు చేసుకున్న వారు ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయం, ఏదైనా యాక్సిడెంట్ జరిగితే తక్షణ వైద్య సాయం కోసం దాదాపు రూ.20,000 వరకు సాయం అందించడం జరుగుతుంది.

పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నగళ్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ అనురాధ శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను తనిఖీ చేసారు. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం దావుద్ పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

డోన్ మండలం, చనుగొండ్ల గ్రామానికి చెందిన కొంగిసి కృష్ణయ్య తండ్రి వెంకటేష్ అను అతని పొలానికి సంబంధించిన నెంబర్ గల 70/2005 డాక్యుమెంట్ డోన్‌కు చనుగొండ్ల నుండికు బస్‌లో వస్తుండగా.. ఓబులాపురం గ్రామాల మధ్యలో పోయినది. కావునా ఎవరికైనా దొరికితే అందజేయగలరు.

కె.కృష్ణయ్య
సెల్ : 7075081075

గొర్రెల కాపరులపై దొంగల దాడిని ఖండించిన రామాంజనేయులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని మదనంతపురం అబ్దుల్లాపురం గ్రామాల మధ్య ఈనెల 26వ తేదీ అర్ధరాత్రి గొర్రెలకాపరులు సిగిరి చిన్న రంగప్ప, రామకృష్ణ లపై దొంగలు దాడి చేసి మందలోని గొర్రెలను అపహరించడం పట్ల ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం గౌరవ అధ్యక్షులు కె రామాం జనేయులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఏదో ఒకచోట ప్రతి రోజు గొర్రెలు మేకల పెంపకం దారులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. దొంగల దాడుల్లో గొర్రెలు మేకలు అపహరణకు గురి కావడంతో పాటు కొన్నిసార్లు పెంపకం దారులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నా యన్నారు. ఇదే బాధితులపై నాలుగు నెలల కిందట దొంగలు దాడి చేసి గొర్రె పిల్లలను అపహరించిన ఘటనను మరవకముందే మరో ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా, దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోని కాపర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

వర్షానికి కూలిన గోడ.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - పాములపాడు : మండలం లోని మిట్టకందల గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఎస్సీ కాలనీలోని జయమ్మ రమేష్‌ల ఇల్లు గోడ కూలి పెద్ద శబ్దం రావడంతో బయటికి పరుగులు తీశారు. ఎలాంటి ప్రాణహా జరగలేదు, గోడ బయటి పక్కకు కూలడంతో ఇంట్లో ఉన్నావా కుటుంబ సభ్యులతో పరుగులు తీశారు వర్షానికి గోడకూరడంతో తమకున్న నిండు లేక దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని ఈ అధికారులను కోరారు.

ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నంద్యాల జిల్లా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం నంద్యాల తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పెన్షనర్ల సంఘం కార్యాలయంలో ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆయా పదవులకు పోటీ చేయదలచిన వారు వచ్చేనెల 13-09-2025 తేదీన ఉదయం 9గంటల నుంచి సాయంకాలం 2 గంటల వరకు ఎన్నికల నామినేషన్ పత్రాలను సమర్పించాలన్నారు. ఎన్నికల పోలింగ్ వచ్చేనెల 26-09-2025 జరుగుతాయని ఓట్ల లెక్కింపు కార్యక్రమం అదే రోజు ఉంటుందన్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఎన్నికలకు కార్యనిర్వహణ అధికారులుగా ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర నాయకత్వం జయరామప్ప, మద్దిలేటి రెడ్డి, పెద్దన్న వ్యవహరిస్తారని నంద్యాల జిల్లా సంఘం నాయకులు తెలిపారు.

సాఫ్ట్ బాల్ పోటీలో సత్తా చాటాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీ లలో జిల్లా జట్లు ప్రతిభ చాటాలని పీడీ శ్రీధర్ ఆకాంక్షించారు. శు క్రవారం స్థానిక నంద్యాలలో ఏర్పా టు చేసిన క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ పిడి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారులు వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలో ప్రతిభను కనబరుస్తూ జాతీయ పోటీలకు ఎంపికై పతకాలు సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 30 నుంచి 31వరకు గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలోను ప్రతిభను కనపరిచి పతకాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ సంఘం కార్యదర్శి విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఉమామహేశ్వరి, మాధవి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ ఉపకారాగారం తనిఖీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఉపకారగారాన్ని జిల్లా జడ్జి డి.అమ్మన్న రాజా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కారాగారంలోని ముద్దాయిలతో ఆయన మాట్లా డుతూ జైలులోని సౌకర్యాలను, భోజన వసతి, వైద్య సదుపా యాలను అడిగి తెలుసుకున్నారు. కారాగారంలో ఎక్కువ రోజులుగా ఎంత మంది ముద్దాయిలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా న్యాయవాది లేకపోయినట్లయితే న్యాయ సేవా సంఘం ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు. ఆర్థిక స్తోమత లేనివారికి న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ సెల్వంత్, ప్యానెల్ న్యాయవాది షాహినా బేగం, డాక్టర్ నాగ మస్తాన్, సబ్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గణనాధుల నిమజ్జనం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ఉయ్యాలవాడ మండలంలోని అల్లూరు మాయ లూరు, హరివరం బోడెమ్మనూరు ,పెద్ద ఎమ్మనూరు, ఆర్ జమ్మలదిన్నె కాకరవాడ, ఉయ్యాలవాడ ఇంజడు, తదితర గ్రామాలలో వినాయక చవితి పండగ పురస్కరి ంచుకుని మూడు రోజులపాటు గణనాధునికి ప్రత్యేకంగా పూజలు జరిపారు. వినాయక మండపాల భజనలు కోలాటాలు. వైభవంగా నిర్వహించారు.. మూడు రోజులపాటు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అల్పాహారాలు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అనంతరం విధుల గుండా వినాయక విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి కుందూ నదిలో నిమజ్జనం చేశారు.

ఆచరణాత్మక ఆలోచనల అమలులో ఇంజనీర్లదే కీలక పాత్ర

విశాలాంధ్ర-పాణ్యం : మండల పరిధిలోని నెరవాడ మెట్ట సమీపంలో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐటిఎస్ఐఎఫ్‌తో కలిసి ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం "ఫ్రమ్ పిక్సెల్స్‌టు పర్సెప్షన్ పైథాన్ ఫర్ విజన్ ఏఐ" అనే రెండు రోజుల ఆచరణాత్మక వర్క్‌షాప్‌ను శుక్రవారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన పిఎస్‌టి ల్యాబ్ ప్రారంభోత్సవం కూడా జరిగింది, ఇది ఆవిష్కరణ, పరిశోధన, పరిశ్రమ సహకారం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. ఈ వర్క్‌షాప్‌ను ముఖ్య అతిథి ఐఐటి ఎస్ ఐ ఎఫ్ మేనేజర్ డాక్టర్ కె.విసుబ్బారెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికత కింద ఆచరణాత్మక ఆలోచనలలో పరిశోధనలను అమలు చేయడంలో ఇంజనీర్లదే కీలక పాత్ర ఉందన్నారు.

విస్తారంగా వరి సాగు

- నాట్లపనులలో రైతులు,కూలీలు బిజీ
- భారీ వర్షాల రాకతోనే పంటపై మొగ్గు
- చెరువులు బోరు బావులు కింద పెరుగనున్న సాగు విస్తీర్ణం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : వరి సాగుపై ఆశలే వదిలేసిన రైతులు మళ్లీ వరుణ దేవుడి కరుణతో చిగురిస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా మండలాన్ని తీవ్ర వర్షాభావం వెంటాడడంతో అక్కడక్కడ కొద్దిమేర సాగు చేసిన గతేడాది మాత్రం సాగు చేసి మధ్యలోనే నీరులేక పంటను వదిలే సిన సందర్భాలే ఎక్కువ ఉన్నాయి. వంకలు వాగులు, చెరువులు కుంటలు పూర్తిగా ఎండిపోయి ఎడారులను తలపించాయి.ఈనెల 8వ తేదీ వరకు కూడా అనావృష్టి పరిస్థితులే వెంటాడడంతో రైతన్నలు వరి సాగుపై రైతన్నలు పూర్తిగా ఆశలు వదిలేశారు. చెరువులు వెలవెల పోవడంతో పాటు బోరుబావులలో కూడా నీరు లేని దుస్థితి నెలకొనడంతో పాటు, నడి వర్షాకాలంలోనే గ్రామాలలో త్రాగునీటి పరిస్థితి మరింతగా భయపెట్టింది. పంటల సాగు ప్రశ్నార్థకంగా మూడు వారాల కిందట కురిసిన భారీ వర్షాలతో మండలంలో పరిస్థితిలే మారిపోయాయి. ఒకే బారి వర్షంతో మండలంలోని చెరువులన్ని దాదాపుగా గరిష్ట నీటిమట్టానికి చేరుకోవ డంతో పాటు వంకలు వాగులు జలకలను సంతరించుకోవడం భూగర్భ జలాలు పూర్తిగా పెరగడంతో పంటల సాగుపై రైతన్నలకు భరోసా కలిగి ంది. దీంతో రైతన్నలు మం డల వ్యాప్తంగా వరి సాగు పంటపై దృష్టి మళ్లింది. సాగు విస్తీర్ణం కూడా భారీ గా పెరగనున్నది. దాదాపు పది రోజుల నుండి రైతు లు, రైతు కూలీలు వరి నాట్ల పనులలో బిజీగా ఉన్నారు. అబ్దుల్లాపురం, కోరుమానుపల్లి, తోల్లమడుగు,ఉమ్మాయి పల్లి,చెన్నంపల్లి, చింతలాయిపల్లి, తిమ్మనాయునిపేట, బి తాడపత్రి, హనుమంతు గుండం, ఎర్రగుడి తదితర గ్రామాల వరి సాగు విస్తీర్ణం భారీగా పెరగనున్నది. దాదాపు 1500 ఎకరాల వరకు వరి సాగు ఉంటుందని భావిస్తున్నారు. ఆయా గ్రామాల పరిధిలోని చెరువులలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో ఆయకట్టు కింద వరి పంటను రైతన్నలు సాగు చేస్తున్నారు. భూగర్భ జలాలు పెరిగివ్య వసాయ బోరు బావులలోకి సమృద్ధిగా నీరు చేరడంతో వరి సాగుపై ఆసక్తి కనపరుస్తున్నారు. చెరువు ఆయకట్టు భూములతో పాటు, వంకల లోతట్టు ప్రాంతాలలో నీటి బుగ్గలు కదిలే పరిస్థితి ఉండడంతో వరిసాగు తప్ప మరో పంట సాగు చేయలేని పరిస్థితి నెలకొంది. అసలు పంటల సాగు ఉంటుందా లేదన్న అయోమయ పరిస్థితులు నెలకొన్న వేళ భారీ వర్షాలు పడడంతో రైతులు సాగుపనుల్లో బిజీ అవుతున్నారు. అనావృష్టి పరిస్థితుల వేల చాలా గ్రామాల పరిధిలోని రైతులు వరి నారు కూడా పోయలేదు.దీంతో రైతులు వరినారు కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

అక్రిడిటేషన్ కార్డులు మూడు నెలల పొడిగింపు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచా లకులు హిమాన్షు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భారీగా పలికిన లడ్డూ ధర

విశాలాంధ్ర-అవుకు: అవుకు పట్టణంలో గణేష్‌ను లడ్డు వేలం పాటలు జోరుగా సాగాయి. కుమ్మరిది వీధిలో కొలువుతీరిన గణనాథున వద్ద వేలంపాటలో బారు రామచంద్రుడు రూ.46 వేల కు లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు.

తుమ్మల కొట్టాలలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధిలోని టీ కొట్టాల గ్రామంలో గురువారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో 4 గేదలు తీవ్రంగా గాయపడ్డాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఈశ్వరయ్య తన ఇంటి ముందర పశువుల కోసము షెడ్డు ఏర్పాటు చేసుకున్నారన్నారు.అందులో పశువుల మేత కోసం ఒక మచ్చును ఏర్పాటు చేశారన్నారు. రాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించడంతో గేదల అరుపులతో గ్రామస్తులు లేచి చూసేసరికి మంటల నిప్పులు గేదలపై పడి తీవ్రంగా గాయపడగా పశువుల షెడ్డు పూర్తిగా కాలిపోయిందన్నారు. గాయపడిన గేదెలకు గోపాలమిత్ర శ్రీనివాసులు వైద్య సేవలు అందించారన్నారు. సకాలంలో గ్రామస్తులు స్పందించి మంటలను పూర్తిగా ఆర్పివేశారన్నారు. ఈ ప్రమాదంలో రైతుకు దాదాపు రూ.50 వేల దాకా నష్టం జరిగి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు స్పందించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గంగమ్మ ఒడికి గణనాథులు

విశాలాంధ్ర - మిడుతూరు: వినాయక మండపాలలో కొలువు దీరిన గణనా థులు మూడు రోజులపాటు విశేష పూజలందుకొని శుక్రవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. మండల కేంద్రమైన మిడుతూరుతో పాటు పీరు సాహెబ్ పేట, తలముడిపి, మాసాపేట, ఉప్పలదడియ, చెరుకు చెర్ల, బైరాపురం, తిమ్మాపురం, వీపనగండ్ల తదితర గ్రామాల్లో వినాయకుని నిమజ్జనోత్సవ సంబరాలు అంబరాన్ని తాకాయి. శోభయాత్ర కన్నుల పండుగగా సాగింది. జై బోలో మహారాజ్‌కి జై.. గణపతి బొప్పా మోరియా.. నినాదాలు మిన్నంటగా.. జై జై గణేశా.. జయం లివ్వు గణేశా.. ఉంద్రాలయ్య.. దండాలయ్య పాటలు మారుమోగగా.. భక్తుల డ్యాన్సులు హోరెత్తించగా కోలాటలు చెక్కభజనలు ఆకట్టుకున్నాయి. వినాయక మండపాలలో కొలువుదీరిన గణనాధులకు తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి లడ్డు వేలం పాటలు నిర్వహించడం, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, ఉట్టి కొట్టే కార్యక్రమం, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో బాణ సంచా పేలుస్తూ మహిళలు చిన్నారులు యువత రంగులు చల్లుకుంటూ గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. స్థానిక వినాయక కట్టలో కొలువుదీరిన గణనాథుడి లడ్డుని వీఆర్వో రాఘవేంద్ర రూ.41500 వేలంపాటలు దక్కించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై ఓబులేసు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనోత్సవ కార్యక్రమంలో ఆయా కమిటీల నిర్వాహకులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

మైనార్టీలకు రుణాలను పంపిణీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మైనార్టీలకు రుణాలను పంపిణీ చేయాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎండీ యూనుస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు నెలల క్రితం ఆర్భాటంగా మైనార్టీలు సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు పెట్టుకోమని ప్రకటనలు చేసిందని, రుణాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది మైనార్టీలు దరఖాస్తు చేశారని, కానీ నేటి వరకు ఎటువంటి పురోగతి లేకపోవడం విచారకరమన్నారు. గత రెండు సంవత్సరాలుగా టిడిపి ప్రభుత్వం బడ్జెట్లో భారీ ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని, కానీ వాటిని విడుదల చేసి ఖర్చు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు నిధులు విడుదల చేసి పేద ముస్లింలకు రుణాలను సత్వరమే అందజేయాలని లేనియెడల ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయక్రీడా దినోత్సవ, తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినో త్సవం, హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమార్, వెంకటేశ్వర్లు, కేశాలు, అశోక్ రెడ్డి, రోహిణి, రేష్మ, రాజేశ్వరి, సీతా మహాలక్ష్మి, లక్ష్మీదేవి, రమణయ్య, అశోక్ రెడ్డి మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

గిడుగు తెలుగు భాషాకు చేసిన సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామ పరిధిలో గల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ నేపథ్యంలో గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని పురస్కరిం చుకొని అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి జయంతి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఎస్.విద్యాసాగర్ తెలుగు అధ్యాపకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి.పద్మావతి బాయి చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు.

తెలుగు భాషా జ్ఞానానికి ప్రతీక

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవంను ఘనంగా తెలుగు ఉపాధ్యాయుడు దివాకర్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అధ్యక్ష తన నిర్వహించారు. సందర్భంగ తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు, లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ చిత్రప టాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు భాష దినోత్స వం సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కవితా పఠనం, వ్యాసరచన, ప్రసంగ పోటీలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలుగు భాష మాతృస్వరూపమని, దాని పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలుగు భాష జ్ఞానానికి ప్రతీకగా నిలుస్తు ందన్నారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

స్వభాషను ప్రేమిద్దాం, స్వదేశీ వస్తువులను కొందాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్వభాషను ప్రేమిద్దాం, స్వదేశీ వస్తు వులను కొందామనే నినాదం మనకు ఆదర్శం కావాలని శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి పిలుపుని చ్చారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు మాతృభాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, సీనియర్ న్యాయవాది శ్రీనివాసమూర్తి పాల్గొ న్నారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, డీన్ ఆఫ్ స్టూడెంట్ అకాడమిక్ ప్రగతి, తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, మోహన్ రావు, శ్రీకాంత్, మస్తాన్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నవంగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం వేడుకలు శుక్రవా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం.సుధాకర్ గుప్తా ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంధ్ చిత్రపటాలకు పూల మాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు, వ్యాసరచన, కవితా పఠనం, ప్రసంగాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జీవయ్య ఆధ్వర్యంలో తెలుగుబాషా,జాతీయ క్రీడదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు,ఖాజా మొహి ద్దిన్, రూతమ్మ, నాగేంద్ర కుమార్, సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, హరి బాబు, భాస్కర్ రెడ్డి, వైదేహి,సౌమ్య,పిడి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఏపీయూడబ్ల్యూజే మండల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర – వెల్దుర్తి: జర్నలిస్టుల సంక్షేమమే ప్రధానంగా ఏపీయూడబ్ల్యుజూ పని చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో యూనియన్ నూతన మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా నియోజకవర్గ కమిటీ సమక్షంలోజరిగిన ఎన్నికలో గౌరవాధ్యక్షుడు, సలహాదారులుగా అమీర్, మారెన్న, మండల అధ్యక్షుడిగా ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులుగా నజీర్, అంజి. చిన్న, ప్రధాన కార్యదర్శిగా వడ్డే అశోక్ కుమార్, సహాయకార్యదర్శిగా రాజశేఖర్, ట్రెజరర్గా రాజు, ఈసీ మెంబర్లుగా దస్తు, తాజాబాబా, శేఖర్లు ఎన్నికయ్యారు. ఎన్నిక య్యారు. అక్రిడియేషన్లు అర్హులైన ప్రతి విలేకరికి ఇవ్వాలని, బీమాసౌకర్యం కల్పించాలని, రైల్వే పాసులు పునరుద్ధరిం చాలని, వెల్దుర్తిని కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలన్న ప్రధాన అజెండాతో ఏర్పాటైన సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు గౌడ్, కోశాధికారి శివ, కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షుడు సాల రంగడు, గౌరవాధ్యక్షుడు రంగడు, గౌరవ సలహాదారు నాగరాజు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యుడు లక్ష్మీనారాయణ, దిశ బ్యూరో నాగేశ్వరరావు, జిల్లా నాయకుడు హరికృష్ణ హాజరయ్యారు. ఇటీవలి మృతి చెందిన ఒంగోలు జిల్లా అధ్యక్షుడురమేష్, సీపీఐ జాతీయ నాయ కుడు సురవరం సుధాకర్ రెడ్డిలకు సంతాపం ప్రకటించిన అనంతరం కొనసాగిన సమా వేశంలో అతిధులు మాట్లా డుతూ రాజకీయ పార్టీలు ప్రతివ్యవస్థపై పెత్తనం చలాయి స్తున్న ప్రస్తుత తరుణంలో దేశ ప్రతిష్ఠ, ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత జర్నలిజా దేనన్నారు. జర్నలిస్టులం దరు ఏకథాటిపై తమ హక్కులకుసైతం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వెల్దుర్తి మండలవిలేకరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : రైతులకు నష్టం జరక్కుండా కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. శుక్రవారం ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్యతో కలిసి జిల్లా కలెక్టర్ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పర్యటించారు. ఉల్లి విక్రయాలపై రైతులతో మాట్లాడి, అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉల్లి రైతులతో మాట్లాడారు. ఉల్లి నాణ్యతను పరిశీలించారు. పంట దిగుబడి ఎంత వచ్చింది, గతేడాది ఎంత రేట్ వచ్చింది, ఈ ఏడాది ఎలా ఉంది అని రైతులతో ఆరా తీశారు. వర్షాల వల్ల పంట దెబ్బ తినిందని, రేట్ చాలా తక్కువగా ఉందని రైతులు కలెక్టర్‌కు వివరించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని కలెక్టర్ రైతులకు తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్‌కు ఎంత పరిమాణంలో ఉల్లి వస్తోంది, ఎంతమంది లైసెన్స్ వ్యాపారులు ఉన్నారు, అమ్మకాల వివరాల గురించి అధికారులతో ఆరా తీశారు. రైతులకు ప్రయోజనం కలిగేలా ఉల్లి విక్రయాలు సక్రమంగా జరగాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. లైసెన్స్ కలిగిన వ్యాపారులతో కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు బజార్లలో ఉల్లి కొనుగోలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెట్ కమిటీ సెక్రటరీని ఆదేశించారు. వ్యాపారులు నాణ్యత పేరుతో మరీ తక్కువ ధరకు కొంటే ఎలా అని కలెక్టర్ వ్యాపారులను ప్రశ్నించారు. మహా రాష్ట్ర ఉల్లి చాలా ఉండటం వల్ల, వర్షాల వల్ల నాణ్యత లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం లేదని వ్యాపారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఉల్లి నాణ్యతను పరిశీలించా మని, కొంత బాగానే ఉందని, నాణ్యత పేరుతో రూ.4, రూ.5లకు కొంటే ఎలా అని కలెక్టర్ ట్రేడర్లను ప్రశ్నించారు. ధరల విషయంలో సహేతుకంగా వ్యవహరించాలని కలెక్టర్ వ్యాపారులకు సూచించారు. రైతులు ఉల్లిని లేట్ ఖరీఫ్‌లో సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. కోడుమూరులో ఉల్లి విక్రయాలు జరిగేలా మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులును ఆదేశించారు. గతంలోనే ఈ అంశంపై చర్చించి, ప్రతిపాదనలు పంపాలని సూచించమని, వెంటనే ఎస్టిమేట్స్ వేయించి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సి.బెళగల్, కోడుమూరు, గూడూరు తదితర మండలాల రైతులకు దూరం తగ్గి, ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని మార్కెట్ యార్డ్‌లో పనులు నెమ్మదిగా సాగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికి పనులు పూర్తి కాకపోవడం ఏంటని మార్కెటింగ్ ఎడిని ప్రశ్నించారు. జాప్యం లేకుండా పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ అజ్మత్ బీ, మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, హార్టికల్చర్ ఏడీ రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి, ఆర్డీవో సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాన్ని పట్టించుకోని పంచాయతీ సెక్రటరీ

విశాలాంధ్ర–హొళగుంద: మండలం ఎల్లార్తి గ్రామ పంచాయతీ అధికారికి గ్రామ సమస్యలపైన, సచివాలయం లో వున్న కంప్యూటర్ పరికరాలపైన ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించు కోలేదని ప్రజలు శుక్రవారం వాపో యారు. పంచాయతీ సెక్రటరీ ఈ సచివాలయంలో నేనే రాజు, నేనే మంత్రి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని, మధ్యాహ్నం 12 గంటలు అయినా సరే సచివాలయం సిబ్బంది మాత్రం హాజరుకాలేక పనుల కోసం ఎదురు చూశామన్నారు. సరిగా పనిచేయని సచివాలయం ఉద్యోగులు మనకెందుకు, వీళ్ళకు ప్రభుత్వాల నుంచి జీతాలు ఎందుకు అని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లార్తి గ్రామ సచివాల యంలో వున్న సమస్యలపైన ఎన్ని సార్లు ఎంపీడీవో, మండల అధికా రులకు ఫిర్యాదు చేసినా ఏమీ తెలియ నట్టుగా చోద్యం చూస్తున్నారన్నారు. ఎల్లార్తి గ్రామం అత్యంత ఆదాయంలో ముందున్న గ్రామం మనిఇక్కడ కనీసం ఏమి జరుగుతుందో అని చూడలేకపోతున్న ఎంపీడీఓ, ఈఓపీఆర్డీలన్నారు. ఇప్పటికైనా సచివాలయంలో వున్న కంప్యూటర్లను, ఉద్యోగస్థులను సరైన రీతిలో పెట్టకపోతే సమాయానికి అందుబాటులో ఉంచకపోతే మండలాధికారిపైన, ఇతర అధికారులపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

వైసీపీ ఉనికి కోసమే ఆరాటం : మాధవరావు

విశాలాంధ్ర – నందవరం: వైసీపీ ఉనికి కోసమే ఆ పార్టీ నాయకులు ఆరాటపడుతున్నారని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్ అన్నారు. ఆయన తన నివా సంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. వైసీపీ నాయకులు టిడిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గ్రామాల అభివృద్ధిని చూసి ఓర్వలేక గ్రామాలలోకి వెళ్లి బాబు షూరిటీ మోసం గ్యారంటీ నినాదంతో ప్రజలకు అసత్యలను ప్రచారం చేస్తున్నారని, వారు చెప్పే బూటపు నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం సృష్టించిన విధ్వంస పాలన చూసి, 11 సీట్లతో దిమ్మ తిరిగే తీర్పు ఇచ్చారన్నారు. వైసీపీ పాలనలో మట్టి రోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. వైసీపీ పాలనలో పత్తి రైతులు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇప్పుడు రైతు పొలాల దగ్గరికి వెళ్లి బూటకపు మాటలు మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం సుభిక్షంగా ఉందని, వైసీపీ ప్రభుత్వం డాక్టర్లు, మీడియా, దళితులు, మహిళలు, పూజారులపైన భౌతిక దాడులు చేశారని గుర్తు చేశారు. కూటమి కోట్ల రూపా యలతో నందవరం మండలంలో ప్రతి గ్రామంలో రోడ్లను వేసి అభివృద్ధి చేశామని, మినీ గోకులాలు నిర్మించి రైతులకు ఆర్థిక భరోసా ఇచ్చామ న్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతుల తమ పొలాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ చట్టాన్ని రద్దు చేసి, రైతులకు స్వేచ్ఛ కల్పించిందన్నారు. చివరికి చెత్తపై పన్ను వేసిన ఘనత ఎవరిదో ప్రజల దగ్గరికి వెళ్లిన నాయకులు గుర్తు చేసుకోవాలన్నారు.

కింటాల్ రూ.3 వేల గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర – కర్నూలు : ఉల్లికి ప్రభుత్వం క్వింటాళ్ళు రూ.3 వేల గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్‌లు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా రూ.1200 నిర్ణయించి కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసినా రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మార్కెట్‌లో దళారులు కుమ్మకై రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఉల్లి కిలో రూ.20 విక్రయిస్తుంటే రైతు వద్ద రూ.5 నుండి రూ.12లకు కొనుగోలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై ఏపీ రైతు సంఘం ఆద్వర్యంలో సెప్టంబరు ఒకటో తేదిన జిల్లా వ్యాప్తంగా ఉల్లిపంటను ప్రభుత్వం క్వింటా రూ.3 వేల కొనుగోలు చేయాలన్నారు. సెప్టంబరు ఒకటో తేదీన జరుగు ఆందోళనలో రైతులు పెద్దఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డులు

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : యునైటెడ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అండ్ లీగల్ రైట్స్ ఫౌండేషన్ రిజిస్టర్డ్ అండర్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు యునైటెడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ అండ్ లీగల్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తెలిపారు. ఆసక్తి గల పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్య, నైతిక, సాంస్కృతిక అభివృద్ధికి చేసిన కృషి, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థులు అధిక మార్కులు సాధించ డానికి చేసిన కృషి, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంచడం వంటి కార్యక్రమాల వివరాలు, ఫోటోలు, ప్రెస్ కటింగ్‌లతో వెంకట రమణ కాలనీలోని నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో అందజేయాల న్నారు. పీడీఎఫ్ ఫైల్ 9396861308 వాట్సప్ ద్వారా సెప్టెంబర్ ఒకటో తేదీ తేదీలోగా అందజేయాలన్నారు. ఎంపికైన ఉపాధ్యాయు లను వచ్చే నెల 7న ఉదయం 10 గంటల నుండి చాంబ ర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం ఉంటుం దన్నారు. ఏ జిల్లాలకు చెందిన వారైనా అవార్డులకు అర్హులన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించ డమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కా రమే ధ్యేయంగా ముందడుగులు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిష నర్ పి.విశ్వనాథ్ అన్నారు. శు క్రవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన పౌరులు ఎల్ఆర్‌యస్, నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మా ణాలపై అర్జీలు సమర్పించారు. పలువురు సందేహాలను వ్యక్తం చేయగా, కమిషనర్ నివృత్తి చేశారు. కొన్ని సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని పౌరులు కమిషనర్ దృష్టికి తీసుకోరాగ, అక్కడిక్కడే పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులను కారణాలు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడు తూ కర్నూలు నగరంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ఓపెన్ ఫోరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పట్టణ ప్రణాళిక విభా గానికి సంబంధించి ప్రజల్లో తలెత్తు తున్న సమస్యలను నేరుగా విని తక్షణ మే పరిష్కరించడమే ఈ ఫోరం ముఖ్య ఉద్దేశమన్నారు. పౌరులకు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి చెప్పవచ్చన్నారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డీపీపీ బి.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

హోరా హోరీగా కూరగాయల మార్కెట్ వేలం పాట

కోటికి పాట దక్కించుకున్న మహబూబ్ బాష

విశాలాంధ్ర – ఆస్పరి : వేలం పాటదారుల ఆధిపత్య పోరు కారణంగా ఈ ఏడాది పంచాయితీకి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరింది. శుక్రవారం పాత పంచాయతీ కార్యాలయం ఆవరణంలో కూరగాయల మార్కెట్ వేలంపాటలను సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన ఎంపీడీవో గీతావాణి, ఈఓఆర్ విజయబాను, పంచాయితీ కార్యదర్శి విజయరాజు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. మొత్తం తొమ్మిది మంది వేలం పాటదారులు రూ.2 లక్షల డిపాజిట్, రూ.5 లక్షలకు సాల్వెన్స్ సర్టిఫికెట్ సమర్పించి వేలంపాటలో పాల్గొన్నారు. 9 మంది పోటీదారులు పోటా పోటీగా తలపడ్డారు. మహబూబ్ బాష కోటి రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నాడు. దీంతో పంచాయతీకి ఆదాయం బాగా పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే రూ.35 లక్షల పంచాయతీకి అదనంగా ఆదాయం సమకూరింది. వేలంపాట దక్కించుకున్న కాంట్రాక్టర్ నెలలోపు డబ్బులు చెల్లించాలని అధికారులు తెలిపారు. లేనిపక్షంలో రీటెండర్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ గంగాధర్, ఎస్సై నరసింహులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఉపసర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టండి: ఎంపీడీవో

విశాలాంధ్ర – గూడూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా ఆరోగ్యాలను కాపాడాలని ఎంపీడీవో అశ్విని కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో అశ్విని కుమారును శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశ్విని కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తూ పారి శుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని కోరారు. ఈఓడీ మధులత, పంచాయతీ కార్యదర్శులు గట్టన్న, సౌందర్య, మధు, ప్రశాంతి ఉన్నారు.

ఓఏఎండీసీ హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: ఓఏఎండీసీ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీలో ఓఏఎండీసీ హెల్ప్ లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు. డిగ్రీ కాలేజీల్లో ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసేటప్పుడు ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులు హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదించవచ్చు నని తెలిపారు. ఇందుకు సమన్వయకర్తగా డాక్టర్ మహ్మద్ వాయిజ్, టెక్నికల్ అసిస్టెంట్‌గా డి.జహీరుద్దీన్ నియమించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్లకు సంబంధించి ఏవైనా సందే హాలు, సహాయం కోసం విద్యార్థులు హెల్ప్ లైన్ 9014340002, 7780775773 నెంబర్లను సంప్రదించాలని రిజిస్ట్రార్ జి.శ్రీనివాస్ కోరారు.

పనిముట్లు మంజూరు

విశాలాంధ్ర – పెద్దకడబూరు : ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకం ద్వారా కార్పెంటర్ సంబంధించిన పనిముట్లు మంజూరు అయినట్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహాచారి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకం కింద కార్పెంటర్ పనిముట్లు కోసం విశ్వ బ్రాహ్మణులు వినోద్ కుమార్ ఆచారి, శ్రీకాంత్ ఆచారి, నరసింహ ఆచారి, ఈరన్న ఆచారి, వీరప్ప ఆచారి, గురు ఆచారి, పెద్ద రంగస్వామి ఆచారి ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దీంతో ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా కార్పెంటర్ పనిముట్లు నేరుగా పోస్టు ఆఫీసు నుంచి వృత్తకళాకారుల ఇళ్లకు చేరుకున్నట్లు తెలిపారు. విశ్వకర్మ కౌశల్ యోజన పథకం అమలు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విశ్వబ్రాహ్మణ సంఘం లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నందమూరి హరికృష్ణకు నివాళులర్పించిన ఎంపీ

విశాలాంధ్ర– కర్నూలు సిటీ: మాజీ రాజ్యసభ సభ్యులు, టీడీపీ సీనియర్ నేత నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆయనకు నివాళులర్పించారు. హరికృష్ణ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు, పార్టీకి విశేష సేవలు అందించారన్నారు. నాడు రాజ్యసభలో తెలుగులో మాట్లాడే అవకాశం ఇవ్వనందున సభలో ఆయన ధ్వజమెత్తిన రోజును తెలుగు ప్రజలు ఎప్పటికీ మరచిపోరన్న ఎంపీ, రాజకీయ నాయకుడిగానే కాకుండా తన విలక్షణమైన నటనతో ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు...

రైతులకు అందుబాటులో ఎరువులు

విశాలాంధ్ర – చిప్పగిరి: బెల్దోణ సహకార పరపతి సంఘం నందు రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని సహకార సంఘం కార్యదర్శి హరికృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక సహకార సంఘం కార్యాలయము నందు ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటలకు కావలసిన ఎరువులు బెల్దోన సహకార పరపతి సంఘం నందు రైతుల సౌకర్యం అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి గోదావరి డీఏపీ రైతులకు కావలసినంత ఎరువులు ఉన్నాయని, మండల పరిధిలోని ఆయా గ్రామాల ఆసక్తిగల రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రమించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామంతో పాటు మండల పరిధిలోని నంచర్ల, దోల్తాపురం, కుందనగుర్తి, బెల్దోన, నగర డోన, గ్రామాలతో పాటు ఆయా గ్రామాల నందు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కంది పంట అధికముగా సాగు చేయడం జరిగిందన్నారు.

వచ్చే నెల ఏడో తేదీలోగా క్వార్టర్స్ ఖాళీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: నగరంలోని ఏ, బీ, సీ క్యాంపుల్లో ఉన్న ప్రభుత్వ క్వార్టర్స్‌లో అక్రమంగా నివసిస్తున్న వారు వచ్చే నెల ఏడో తేదీలోపు ఖాళీ చేయాలని జిల్లా యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఏబీసీ క్యాంపుల్లో ఉన్న ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఏ, బీ, సీ క్యాంపుల్లోని ప్రభుత్వ క్వార్టర్స్‌లో అక్రమంగా నివసిస్తున్న వారు సెప్టెంబర్ ఏడో తేదీలోపు ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరించారు. ఖాళీ చేయని పక్షంలో రెవెన్యూ, ఆర్ అండ్ బీ, మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులతో కూడిన బృందం ద్వారా ఖాళీ చేయించడం జరుగుతుందని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.

తెలుగు భాషాను రక్షించుకుందాం



విశాలాంధ్ర – కర్నూలు : తెలుగుభాషా దినోత్సవ వేడుకలు నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో అరసం నగర శాఖ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో అరసం నగర ప్రధాన కార్య దర్శి జి.వి.ప్రమోద్ చక్రవర్తి మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు ఆశయాలను అందరూ కొనసాగించాలని తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో అరసం నగర సహాయ కార్యదర్శి డి.వెంకట రమణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు, నగర సహాయ కార్యదర్శి జి.చంద్ర శేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, రాజశేఖర్, ఈరేష్, ఐఏఎల్ జిల్లా కోశాధికారి పి.దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతా కార్యక్రమంపై వాలంటీర్లకు శిక్షణ

విశాలాంధ్ర–గోనెగండ్ల: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వాలంటీర్లకు ఉల్లాస్ అక్షరాంధ్ర, అక్షరాస్యతా కార్యక్రమంపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఆర్‌డీఏ ఏపీఎం హేమలత, వయోజన విద్య జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సంపంగి, వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ అనంతసేనా, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ బి.ప్రతాప్, సూపర్ వైజర్ ఎల్.జాకీర్ హుసేన్, హాజరు అయ్యారు. వారు మాట్లాడుతూ మండలంలో డ్వాక్రా గ్రూప్ లలో ఉన్న 3840 మంది నిరక్షరాస్యును గుర్తించి, వారికి ప్రతి పదిమంది లెర్నర్‌లకు ఒక్కొక్క వాలంటీర్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం మండలంలో 384మంది వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. డీఆర్డీఏ క్లస్టర్ కోఆర్డినేటర్స్, వెలుగు సీసీలు, శ్రీనివాసులు, సారి, ప్రభాకర్, మౌలాలి, జయన్న, వీవో ఏలు, వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు రూరల్: కూటమి ప్రభుత్వం 16, 347 మెగా డీఎస్సీని దిగ్విజయం గా పూర్తి చేసిందని, ఇందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ గత వైసీపీ ప్రభుత్వం డీఎస్సీకి సమాధి కట్టిందని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ డీఎస్సీ అసలు పట్టించుకోకుండా ఒక్క నోటిఫికేషన్ ప్రకటించడం లేదన్నారు. దొడ్డిదారిన యువత బాగు పడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడ న్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనికి వైసీపీ ఓర్వలేక బురద చెల్లుతున్నారని మండిపడ్డారు. నాడు నేడులో కేవలం రంగులు పూసి, అవినీతి చేసి దండు కున్నారన్నారు. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తంగా తయారు చేసిన వైసీపీ 14 నెలల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రక్షాళన చేస్తున్నారన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాల్లో 13 సార్లు డీఎస్సీ జరిపి 180208 పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.

క్రీడాకారుల మధ్య జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర – ఆదోని : ఆదోని మున్సిపల్ మైదానంలో క్రీడాకారుల మధ్య జాతీయ క్రీడ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆదోని తాలూకా క్రికెట్ అసోసి యేషన్ అధ్యక్షుడు విట్టా రమేష్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సైఫుల్లా తెలిపారు. మున్సిపల్ మైదానంలో ధ్యాన్చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు చాలా అవసరమని, క్రీడల ద్వారా మనిషి మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. అనంతరం క్రీడా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకా రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రికెటర్ ముజీబ్ అహ్మద్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

హెబ్బటంలో యూరియా బస్తాల పంపిణీ

విశాలాంధ్ర – హొళగుంద: మండలంలోని హెబ్బటం, పెద్ద గోనెహాల్, ముద్దటమాగిలోనీ రైతు సేవ కేంద్రంలో శుక్రవారం యూరియా బస్తాలు పంపిణీ చేశామని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ తెలిపారు. రైతు సేవ కేంద్రాల్లో 840 బస్తాల యూరియాను రైతులకు అందించామన్నారు. యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలో యూరియా కొరత లేదన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సంతృప్తికరంగ యూరియా పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల అధికారులు స్వామి, రాజేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌ల యూనియన్ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

విశాలాంధ్ర – కర్నూలు : ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ మూడో రాష్ట్ర మహాసభలు ఈ నెల 30, 31వ తేదీలలో కడపలో జరుగుతున్న సందర్భంగా శుక్రవారం కర్నూలు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప,ఆశ వర్కర్స్ యూనియన్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఎస్.రమిజాబీ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజ నేయులు ఏఐటీయూసీ నాయకురాలు రేణుక మహాసభల గోడ పత్రి కలను విడుదల చేశారు. ఎస్.మునెప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయన్నారు. గౌరవేతనం పేరుతో కేవలం రూ.10,500తో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, శ్రమను దోచుకుంటున్నారని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 24, 25 తీర్మానం ప్రకారం ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అందుకే ఆశ వర్కర్లకు కనీస వేతనం 26000 నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 30, 31వ తేదీల్లో కడపలో జరుగు 3వ రాష్ట్ర మహాసభల్లో చర్చ జరుగుతుందని, ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

రవీంద్ర పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక అబ్బాస్ నగర్ లోని రవీంద్ర పాఠశాలల్లో గిడుగు రామమూర్తి పంతులును జయంతిని పురస్కరించు కొని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య విద్యాసంస్థల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ విచ్చేశారు. ఈ సందర్భంగా జి.పుల్లయ్య విద్యార్థులతో మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరచిపోకూడదని, మన మాతృభాషను ఎప్పటికీ మరవరాదన్నారు. తేనె లొలుకు భాషా మన తెలుగు భాషా అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సమన్వయకర్తలు హేమలత, చంద్రశేఖర్, స్వాతితో పాటు తెలుగు భాషాబోధకులు మధు, బాలకృష్ణ, హేమలత, మహేష్, సుజాతలు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూప రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేయడం జరిగినది.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 30, ఆగస్టు 2025

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం హాకీ మాంత్రికుడు పద్మ భూషణ్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం స్థానిక కేఎస్ఎం పురపాలక పాఠశాలలో నిర్వహించారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఉమ్మడి జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రోత్సహించాలని పాఠశాల యాజమాన్యాలను తల్లిదండ్రు లను కోరారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక వికాసం కలుగుతుందని, ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తుందన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ యూత్ సౌజన్యంతో రూ.15 వేల విలువ చేసే క్రీడా పరికరాలు పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అసదుల్లా, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, సీనియర్ సభ్యులు భవనాసి నాగ మహేష్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సమర్థవంతంగా పని చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మరింత సమర్థవంతంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థల అభివృద్ధి, సమర్థవంతమైన పనితీరుపై జిల్లా కలెక్టర్ జిల్లా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 28 మాత్రమే ఎఫ్‌పీఓ లు ఉన్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని ఆదేశించారు. పంటల వారీగా ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేస్తే మార్కెటింగ్ సులభం అవుతుందన్నారు. చిరుధాన్యాలు పండించే వారు, ఆర్గానిక్, ప్రకృతి వ్యవసాయం చేసే వారు, టమోటా పండించే వారు, ఉల్లి పండించే వారు, ఇలా ఒక్కో పంట, ఐటమ్ వారీగా ఎఫ్‌పీఓ లను ఏర్పాటుచేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఎఫ్‌పీఓలు కోల్డ్ స్టోరేజ్, ఫెర్టిలైజర్ అమ్మకాల లాంటి పరిమితమైన కార్యక్రమాలు మాత్రమే చేస్తున్నారని, అలా కాకుండా ఎఫ్‌పీఓల ద్వారా రైతుల ఆదాయం వృద్ధి చెందేలా మరింత విస్తృతంగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని నాబార్డ్ డీడీఎం, ఎల్డీఎం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందు కోసం ప్రభుత్వ పథకాలు ఏమైనా ఉంటే వాటిని వినియోగించు కునేలా అధికారులు ఎఫ్‌పీఓలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఉల్లి, మిర్చి, టమోటో తదితర పంటలను తరలించేందుకు ఎఫ్‌పీఓలకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇప్పించి, వాహనాలు ఇప్పించగలిగితే, తద్వారా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో ఒక రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేసి, వారికి కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లు ఇచ్చినట్లయితే, అక్కడ స్టోర్ చేసుకున్న కూరగాయలను ప్రభుత్వ వసతి గృహాలకు సరఫరా చేయవచ్చన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, ఎల్డీఎం రామచంద్ర రావు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎఫ్‌పీఓల ప్రతినిధులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్, గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా శుక్రవారం కర్నూలు పట్టణం మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన తెలుగు భాషా, క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకు స్కూల్ ఏజీఎం అన్వర్ బాష ముఖ్యంగా హాజరై తెలుగు భాషా, క్రీడల విశిష్టతను వివరించారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవ రాయలు చెప్పిన మాటలు విద్యార్థులు గుర్తు చేసుకోవాలని, ప్రతి ఒక్కరు తెలుగు భాషను గౌరవించి ప్రజలలో భాషా చైతన్యాన్ని పెంపొందించా లన్నారు. ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పతకాలు అందించిన గొప్ప క్రీడాకారుడని, మానవ జీవితంలో క్రీడలు ముఖ్యమన్నారు. ముందుగా అతిథి గిడుగు వెంకట రామమూర్తి, ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధ పాల్గొన్నారు.

వినాయకులను దర్శించుకున్న బుట్టా దంపతులు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : వినాయక చవితి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను శుక్రవారం బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠతో కలిసి దర్శించుకున్నారు. వారు ఎద్దుల మార్కెట్, శివ సర్కిల్, బుడగ జంగాల వీధి, రాఘవేంద్ర కాలనీ, ఎస్ఎంటి కాలనీ, తిరుమలనగర్, మార్కెట్ యార్డ్, లక్ష్మణ్ టాకీస్ ప్రాంతం, మాచని సోమప్ప నగర్, హెచ్‌బీఎస్ కాలనీ, మిలిటరీ కాలనీ, తదితర ప్రాంతాలలో వినాయ కులను పూజిస్తూ, దర్శించుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. ప్రజలతో మమేకమై, వినాయకుని ఆశీస్సులతో ముందుకు సాగుదామని వారన్నారు.

వ్యవహారిక భాషా ఉద్యమకారుడు గిడుగు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం, ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. వారిద్దరి చిత్రపటాలకు పూలమాలవేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస్ ఉపన్యసిస్తూ భాషా గొప్పతనాన్ని గురించి తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బీఆర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పరాయి భాషలు నేర్చుకోండి, మాతృభాషను మరవవద్దు అనే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కే నాగేశ్వర్ ఆచారి తెలుగు భాష యొక్క ఔ న్నత్యాన్ని గురించి కొనియాడారు. కళాశాల వ్యాయామ విద్య అధ్యాపకుడు పకీరయ్య ధ్యాన్ చంద్ సేవలను తెలిపారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ పోటీలను ఏర్పాటు చేశారు విజేతలకు ప్రముఖులు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ బి.మల్లయ్య డాక్టర్ ఎం ఫామీదా బేగం, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు శ్రోతలను అలరించాయి.

జై బోలో.. గణేష్ మహారాజ్ కీ

విశాలాంధ్ర - కోడుమూరు: వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కోడుమూరు పట్టణం తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం కొలువుదీరిన గణనాథులకు నిమజ్జనోత్సవం వేడుకలను భక్తులు, ప్రజలందరూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోడుమూరులో కొలువుదీరిన వందకుపైగా విగ్రహాలకు శుక్రవారం సాయంత్రం నిమజ్జనం కార్యక్రమం భక్తుల జేజేల మధ్య ఎంతో అట్టహాసంగా జరిగింది. పట్టణంలోని స్థానిక శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో వీరశైవ లింగాయతి దైవాచార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వీరశైవ వినాయకుడి విగ్రహం వద్ద కోడుమూరు ఎస్సై డి.ఎర్రిస్వామి కాయా, కర్పూరం సమర్పించి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోడుమూరులో కొలువు దీరిన గణనాథులకు జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని ప్రతి ఏటా వీరశైవ వినాయకుడి విగ్రహం వద్ద నిమజ్జనం ఉత్సవాలను ప్రారంభించడం గత 39 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుంది. కాగా భక్తులు వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులను అందంగా ముస్తాబు చేసిన ఆటోలు, ట్రాక్టర్లు, పల్లకీలు తదితర వాహనాలపై ఉంచి, గ్రామంలోని పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించి, నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో భాగంగా చిన్నారులు, యువతీ, యువకులు, మహిళలు, ప్రజలందరూ రంగులు చల్లుకుంటూ ఎంతో హుషారుగా, ఆనందంగా, ఉత్సాహంగా, కోలాహలంగా భక్తిశ్రద్ధలతో జై బోలో గణేష్ మహారాజ్ కి జై, గణపతి బప్పా మోరియా.. గణేష్ మహారాజ్ కి జై అంటూ స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు. పట్టణంలో కొలువుదీరిన ఆయా మంటపాలలోని గణనాధులన్నీ పట్టణంలోని మెయిన్ బజార్, గిరకల బావి, పాత బస్టాండు, కోట్ల సర్కిల్ మీదుగా వెంకటగిరి రోడ్డులోని వినాయక ఘాటుకు చేరుకున్నాయి. అక్కడ గణనాధులకు భక్తులు నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా పూర్తి చేశారు.

వినాయక ఘాట్ వద్ద భారీ ఏర్పాట్లు : కాగా గణేష్ నిమజ్జనం ఉత్సవ కమిటీ సభ్యులు నర్రా నాగేశ్వరరావు, పెనుమాడ కిరణ్, నటరాజ్, తాయాప్ప, ప్రతాపరెడ్డి, అశోక్ తదితరుల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవానికి భారీ ఏర్పాటు చేశారు. నిమజ్జనం వీక్షించేందుకు భక్తులకు తాగునీరు వంటి సదుపాయాలు కల్పించారు. వినాయక నిమజ్జనం ఉత్సవాలను గ్రామ సర్పంచ్ భాగ్యరత్న, కోడుమూరు ఎస్సై ఎర్రి స్వామి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభింపజేశారు. నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా కోడుమూరు పట్టణంతోపాటు గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి బాబుప్రసాద్, కోడుమూరు సిఐ ఎండి తబ్రీజ్ ఆధ్వర్యంలో ఎస్సైలు డి.ఎర్రిస్వామి తదితరులు పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

పాములపాడులో..

ఆస్పరిలో..

ఆలూరులో..

హొళగుందలో..

పత్యాంలో..

కొలిమిగుండ్లలో..

అవుకులో..

రుద్రవరంలో..

గూడూరులో..

ధ్యాన్‌చంద్ స్ఫూర్తిగా క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - కర్నూలు : హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని చక్కటి ప్రతిభ కనబరిచి క్రీడల్లో రాణించి దేశానికి గర్వకారంగా నిలవాలని కర్నూలు జిల్లా ఒలంపిక్ ఒలంపిక్ సంఘం సీఈవో పి.విజయకుమార్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని స్టేడియంలోని ధ్యాన్ చంద్ విగ్రహానికి జిల్లా ఒలంపిక్ సంఘం సభ్యులు పూలమాలలతో ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పి.విజయ్ కుమార్, కర్నూలు డీఎస్‌డీవో భూపతిరావు, ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు. విజయకుమార్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ దేశం గర్వించదగ్గ క్రీడాకారుడన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి పి సునీల్ కుమార్ ,ఒలంపిక్ సంఘం సభ్యులు సహాయక కార్యదర్శి డాక్టర్ రుద్రారెడ్డి, అవినాష్ శెట్టి, శివ తైక్వాండో సతీష్, ఉష, శ్రీనివాసులు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ సర్టిఫికేట్ల పరిశీలన కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: మెగా డీఎస్సీ 2025 శుక్రవారం ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా మూడు కేంద్రాలలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుండగా శ్రీనివాస్ బీఈడీ కళాశాల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సందర్శించారు. ఈ కేంద్రంలో 218 మంది అభ్యర్థుల ధ్రువీకరణ జరుగుతున్న నేపథ్యంలో వెరిఫికేషన్ బృందాలతో ఆయన మాట్లాడారు. శుక్రవారం హాజరయ్యేందుకు కాల్ లెటర్స్ అందుకున్న వాళ్లు హాజరవుతున్నారని, సర్టిఫికెట్లకు పరిశీలన సంబంధించి ఏరోజుకారోజు వ్యక్తిగత లాగిన్‌లలో సమాచారం అందు తుందని, ఏ కేంద్రానికి హాజరు కావాలనే వివరాలతో కూడిన సమా చారం ఆధారంగా అభ్యర్థులు హాజరు కానున్నారని డీఈఓ సామ్యేల్ పాల్ వివరించారు. సాంకేతికపరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు. వసతులు ఏర్పాట్లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వర్ సమస్యలు పునరావృతం కాకుండా నిరంతర విద్యుత్ సౌకర్యంతో హైస్పీడ్ ఇంటర్నెట్‌తో నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు ఎక్కడ ఇబ్బందులు పడడానికి వీలులేదని దానికి తగ్గట్టు ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచించారు. జాప్యం కాకుండా ధృవీకరణ పత్రాల పరిశీలన వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

సంపూర్ణ సహకారంతో గ్రామ అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - బనగానపల్లె: ప్రజల సంపూర్ణ సహకారంతో గ్రామ అభివృద్ధి సాధ్యమని మిట్టపల్లె కాపులపల్లి సర్పంచ్ యడమకంటి తులసి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు మిట్టపల్లె సర్పంచ్ కార్యాలయంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలతో సర్పంచ్ తులసి రెడ్డి సమావేశం నిర్వ హించారు. గ్రామానికి చెందిన పలు అంశాల గురించి, సమస్యల గురించి, అభివృద్ధి పనుల గురించి, సర్పంచ్ తులసి రెడ్డి గ్రామ ప్రజలు గ్రామ పెద్దలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వి.రామ సుబ్బారెడ్డి, ఎస్ మహానంది రెడ్డి,ఎస్ రామ సుబ్బారెడ్డి, కాట సాని మహేష్ రెడ్డి, యన్నం వెంకటసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, గుండం హరికృష్ణ రెడ్డి, దండే కుళాయి రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర - నంది కొట్కూరు: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందికొట్కూరులో శుక్రవారం తెలుగు శాఖ వారి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సునీత మాట్లాడుతూ భాషాభివృద్ధే దేశాభివృద్ధి అని, భాష మానవ జీవిత మనుగడకు ఒక చక్కటి ఉదాహరణ తెలుగు భాషలోని తీయదనాన్ని ఎంతో గొప్పగా తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ నంది అవార్డు గ్రహీత రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత గజల్ మహమ్మద్ మియా మాట్లాడుతూ తెలుగు భాషలోని తీయదనం చూడాలంటే అది ఒక చక్కటి సంగీతంలో కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతిరెడ్డి, తెలుగు శాఖ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తెలుగు భాషను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని డిఎస్పి ప్రమోద్ అన్నారు. శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆళ్లగడ్డ టౌన్‌లోని వైపిపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.వీర రాఘవయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్‌పి హాజరయ్యారు. అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టీ.అమీర్ బాష ఆధ్వర్యంలో తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి,హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, జడ్‌పిహెచ్‌ఎస్ నందు ఇంచార్జీ హెచ్ఎం కొండప్ప, ఉపాధ్యాయ సంఘం నాయకుల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు రమణయ్య, వైవిఎస్ నారాయణరెడ్డి, బాబయ్య, అధ్యాపకులు గుర్రప్ప పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బనగానపల్లె: గిడుగు రామ్మూర్తి ఆశయాలను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లలిత సూచించారు. శుక్రవారం నాడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి బాబునాథ్,డాక్టర్ బడే సాహెబ్, డాక్టర్ మహమ్మద్ గౌస్, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ వసుంధర, డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నీతమ్మ, రామన్న, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్తత నడుమ గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర - వెలుగోడు: పట్టణంలో శుక్రవారం జరిగిన గణేష్ నిమజ్జనంలో స్వల్ప ఉద్రిక్తత చేసుకుంది. పట్టణలో 40 వినాయక విగ్రహాలను మూడు రోజుల పాటు భక్తి శ్రద్దలతో, సంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించి, మూడవ రోజు మధ్యాహ్నం నుంచి గణనాతులను నిమజ్జనం నకు తరలించారు. విగ్రహాల మండపాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు, అన్నదానం, ప్రసాదం వితరణ ప్రజలకు పంపిణీ చేశారు. మండపాలను ప్రత్యేక అలంకరణతో, విద్యుత్ వెలుగులతో ఆకర్షణగా అలంకరించారు. గండిపేట, సీపీ నగర్, ద్వారకానగర్‌ల యందు ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను అలంకరించిన వాహనంపై నిలిపి యువ కులు రంగులు చల్లుకుంటూ, గణపతిబప్ప మోరియా అంటూ నినాదాలు చేస్తూ, డప్పు వాయిద్యాలతో, బాణా సంచా కాలుస్తూ, నృత్యాలు చేస్తూ సందడిగా జై గణేష్ జై జై గణేష్ అనే అరుపులతో ఊరేగింపు చేపట్టారు. ఆత్మకూరు రోడ్డు కాలనీల విగ్ర హాలు, గ్రామంలోని విగ్రహాలు పొట్టిశ్రీరాములు సెంటర్ చేరుకొని జెడ్పీ హైస్కూల్, పాత బస్టాండ్, గ్రామ పంచాయతీ, జమ్మినగర్ మీదుగా తరలించి గాలేరు వాగులో నిమజ్జనం చేశారు. గ్రామంలోని విగ్రహాలు ఎస్సీ కాలనిలోని చర్చి వద్ద వాయిద్యాల మోగింపు విషయంలో గణేష్ కమిటీ నిర్వాహకులకు, ఎస్సీ కాలనీ వాసులకు మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుచేసుకోగా, లాఠీ చార్జీ జరిగింది. దీంతో విగ్రహాల ఊరేగింపు రాత్రి 10 గంటల వరకు ముందుకు కదల లేదు. చర్చి వద్ద కొన్ని విగ్ర హాలు, పొట్టి శ్రీరాములు సెంటర్‌లో కొన్ని విగ్రహాలు ఆరు గంటల పాటు నిలిచి పో యాయి. ఆర్డీఓ నాగజ్యోతి, పోలీస్ అధికారులు నచ్చచెప్పడం వల్ల సమస్య సద్దు మనిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందో బస్తు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస గౌడ్, ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ సురేష్ పర్యవేక్షణలో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం ముగిసింది.

వాడవాడల వెలసిన వినాయకులు

విశాలాంధ్ర-డోన్: డోన్ పట్టణంలో వాడవాడల వినాయకులు వెలశారు. పట్టణంలో కొన్ని చోట్ల మూడు రోజులు పాటు పూజలు నిర్వహించి అబిరెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. మరి కొన్ని చోట్ల 5 రోజులు పూజలు నిర్వహిస్తున్నారు. విగ్రహాల దగ్గర మధ్యాహ్నం భోజనం, రాత్రిళ్ళ సమయంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. డీజే సౌండ్స్‌కు చిన్నారుల చేసిన నృత్యాలు అలరించాయి. పట్టణం లోని శారదా కాన్వెంట్ దగ్గర ఆటో డ్రైవర్లు ఏర్పాటు చేసిన విగ్రహం అందరిని ఆకట్టుకుంది. శుక్రవారం నిమజ్జనం చేశారు. అలాగే హైవేలోని దత్తనగర్‌లో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన విగ్రహం దగ్గర మహిళలకు, చిన్నారులకు ముగ్గుల పోటీలు, ఆటల నిర్వహించి గెలుపొందిన వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అవసరమైన మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ ఆదేశించారు. శుక్రవారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 9 మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ రెవెన్యూ, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల ఆధునికీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పైకప్పులపై వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య తనిఖీదారులకు సూచించారు. హోర్డింగుల నాణ్యత, స్థితిగతులను పట్టణ ప్రణాళిక విభాగం క్రమం తప్పకుండా పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. అన్ని మున్సిపల్ షాపుల్లో పైకప్పులు, బయట గోడలు మరియు అవసరమైన మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని అదనపు కమిషనర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఆర్ఐ రాజు, తిప్పన్న, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల నందు శుక్రవారం తెలుగు భాష దినోత్సవం, స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ విగ్రహానికి, తెలుగు భాషా ప్రఖ్యాత రచయిత గిడుగు వెంకటరామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు భాషా అభ్యున్నతికి, వాడుక భాషా ప్రాచూరియానికి గిడుగు వెంకట రామ్మూర్తి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనీఫ్, కాసిం, నిఖిల్, మార్షల్ ఆర్ట్స్ కుందన్ హేమచంద్ర, ప్రతిభను గుర్తిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు మాట్లాడుతూ క్రీడలతో పాటు విద్యార్థులు బాష, సాంస్కృతిక విలువలను ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ హర్ష అండ్ ఓబులేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.